# చెమటతో చెలగాటం

ప్రతికంటి కృష్ణారెడ్డి



ఆమె కూర్చొని ఉంది !

ఇంటి ముందర వరండాలో— అందమైన సోఫాలో !!

కుడికాలిని మడిచి సోఫా మీద పెట్టింది. మడిగిన మోకాలి మీద కుడిచేతిని బార సాచింది. ముంజేతిలో రెండు రాళ్ళ గాజుల మధ్య ఆరు బంగారు గాజులు. కిటికీ నుండి చొచ్చుకొని వచ్చిన సూర్యరశ్మి సోకి మిలమిల మెరుస్తున్నాయి — కలిగినవాడి కన్నుల్లో కాంతిలా !

ఆమె కుడికాలి, కుడిచేతి వైభోగం అట్లావుంటే—ఎడమకాలు, ఎడమచేయి మా కెదురేమంటున్నాయి !

ఎడమకాలిని నిర్లక్ష్యంగా నేలమీదికి ఊనింది.

నా గుండె బాధగా మూలిగింది.

ఎడమచేతిని సోఫా మీద వాలేసింది.

నా నెత్తిమీదనే చేయి పెట్టినట్లనిపించింది.

ఆమె అట్లా కూర్చుని ఉంటే—

ఆమె చూపులు మిల మిలా మెరుస్తున్నాయి ఆత్మస్థైర్యంతో—

ఆమె పెదవులు వంపులుతిరిగి కెంపులు చూస్తున్నాయి చిరునవ్వును చేర్చి పెట్టడంతో !

ఆమె మెడ బిర్రు తన్నింది అహాన్ని అదిమి పట్టడంతో !

ఆమెకు నే నెదురుగా కూర్చుని వుంటే —నా నెత్తి కెక్కినంత తృప్తిగా వుంది.

ఆమె కూర్చున్న వరండా అటు ఆరడుగులు, ఇటు పన్నెండడుగులు తూర్పు పడమరలుగా వ్యాపించి ఉంది. ఆ యింటికి తూర్పు దిశలో అయిదారడుగుల వెడల్పు సందు. ఉత్తర దక్షిణానికి ఉంది. ఈ సందూ వరండాలు కలిసే చోటనే ఆ యింటి మిద్దె మెట్లు. ఆ మెట్లక్రింద ఒక అందాల బోను. ఆ బోనులో ఒక బొచ్చుకుక్క కట్టివేసిన గొలుసును పట్టి లాగుతూ, కసికసిగా కొరుకుతూ, 'కుయ్యో ! కయ్యో!' అని అరుస్తూ ఉంది. దానికి వనగూడిన అమరికలు గమనిస్తూ ఉంటే—దాని ముందు యింట్లో తొట్టి బిడ్డ దిగతుడుపు — అనిపిస్తూ ఉంది.

అయినా ఎందుకో అది గుక్కతిప్పుకో కుండా అరుస్తూనే ఉంది !

ఇంట్లో ఒకరిద్దరు చిన్నపిల్లలు; దీనికి శ్రుతి కలుపుతున్నారు.

ఇంటి ముందర బాట మీద దూసుకపోతున్న ఒక స్కూటర్ — చెవులు చిల్లులు పడేటట్లు గీపెట్టింది. కొసురుగా ఓ రిక్షా వాడు 'డంగ్ ! డంగ్!' మని గంట కొడుతున్నాడు.

ఆమె ఆలోచనలకి అంతరాయం కలిగినట్లుంది.

"అబ్బబ్బబ్బ!... ఏం విరంపో ! ... పాడురంపు ! ! రగలబడి పోతూంది. ఈ కొంపలో వుండకుండా ఎక్కడికైనా పారి పోదామనిపిస్తూ ఉంది "

ఆమె విసుక్కొనింది !

ఆ విసుగును బొచ్చుకుక్క కూడా పసిగట్టినట్లుంది. అరవడం మాని ఆమెవైపే 'బిక్కు బిక్కు' మని చూస్తూ ఉంది. బొచ్చుకుక్క భయపడేసరికి పాలు త్రాగే పసిపిల్లలు కూడా రాగాల్ని దిగమింగినట్లుంది.

ఆ వరండాలో ఒక్కింత ప్రశాంతత నెలకొనింది

కదలకుండా మెదలకుండా కన్నార్పకుండా చూస్తూ నేనామెకు ఎదురుగా కూర్చుని ఉన్నాను వరండాలో వయ్యారాలు పోతున్న వాతావరణం గుండెల్ని తాకడంలేదు. అయితే ఆమె కూర్చున్న తీరు మాత్రం గుండెల్ని తొలుస్తూ ఉంది.

"ఎంతలో ఎంత మార్పు ?"

గుండెల్ని తొలుస్తున్న మార్పు, గొంతు దాటి బయట పడలేదు.

అంతలో ఓ గుంపు ఆ యింటి ముందు నిలబడింది.

ఒకడికి తల మాసింది. మరొకడికి తలా మొలా రెండూ మాసినాయి. ఒకడికి కండ్లు గుంతలు పడినాయి. ఇంకొక్కడికి కడుపే గుంత పడింది. ఒకడికి తొడుక్కొన్న చొక్కాలో బొక్కలున్నాయి. మరొక్కడికి కట్టుకొన్న పంచెలో మాసికలున్నాయి.

దరిద్రానికి రకరకాలైన ఆకృతులిచ్చి అన్నింటినీ ఒక గుది కట్టినట్లనిపిస్తుంది ఆ గుంపును గమనిస్తే !—

ఆ గుంపు ప్రజలు. ఆమె వాళ్ళ ప్రతినిధి !

ప్రజలు ప్రజా ప్రతినిధికి వంగి నమస్కరించినారు.

ఆమె తల పంకించింది.

ఆ పంకింపులో దర్పము, దర్జా, ఆ వరండాలో కైవారం చేసి కడకు సుడిగాలిలా నన్ను చుట్టుముట్టినాయి. అందులో చిక్కుకొని తికమక పడుతున్నాను.

ఆ గుంపులో ఒక నడితరం మనిషి. గడ్డా గుసురు కాసంత సుద్దంగా వుంది. నోట్లో నాలుక కూడా ఉన్నట్లుంది. అయితే నాలుకను కట్టిపెట్టుకొని సందేహిస్తూ ఆ గుంపు వంక అటు యిటు

### ఓ నిజం

మనిషి
నిస్సహాయతతో
ఆడుకుంటుంది
రాజకీయం—
మనసు
దౌర్బల్యాన్ని
వాడుకుంటుంది
సినిమా;
సినిమా
రాజకీయానికి
కార్బన్ కాపీ -
రాజకీయం
సినిమాకు
సరికొత్త కాపి.

### ఇదీ నిజమే

రోజుకో పార్టీ మార్చే
రాజకీయ నాయకుడికి
నటన 'అవసరం'—
పూటకో వేషం వేసే
సినిమా నటుడికి
రాజకీయం 'అవకాశం' ;
అవసర వాదం
మన్నింపుకు తగినది—
అవకాశ వాదం
విశ్వసించ తగనిది.

- పరాగిత్

చూస్తున్నాడు 'అదేం పెట్టుకోవద్దు' అన్నట్లుగా కొందరు తలలాడించి, మరి కొందరు కనుబొమ లెగురవేసి అతన్ని పురికొల్పుతున్నారు.

నీళ్ళు నములుతూ అతడు ముందుకు వచ్చినాడు.

రెండు చేతులో పట్టుకొన్న చేతిసంచిని ఒక చేతికి మార్చుకొన్నాడు. ఇంకొకచేతో రెండు మూడు రకాల బిస్కెట్టు ప్యాకెట్లు, నాలుగైదు రకాల పండ్లు, ఆ సంచిలోనుండి తీసి వరండాలోని టీపాయ్‌మీద కూటికుండను పెట్టినంత జాగ్రత్తగా పెట్టినాడు.

ఆమె గమనిస్తూనే ఉంది.

అవి పండ్లు, బిస్కెట్లు అని తెలుస్తూనే ఉంది.

అయినా ఆమె కనుబొమ ముడిచి 'ఏంవిటిదంతా ?' అని కసిరింది.

'నోట్లో నాలుక' మెలికలు తిరిగి పోయింది.

అయినా రెప్పపాట్లో తమాయించు కొనింది.

"మా తృప్తికమ్మా !" అనింది.

ఆ మాటతో ఆమె తృప్తిపడినట్లు తోచింది.

'నోట్లో నాలుక' సర్దుకొనింది.

"వొచ్చినోళ్లల్లో వాళ్లోసేతులు పెట్టుకోని కూచ్చునే ఎదవెవడూ లేడమ్మా ఇయ్యాడ. పొద్దు గూట్లో పడేదాక రెక్కలు ముక్కల్జేసుకుంటా వుండాం. అందుకే ఈవదరమాన మూడుపూట్లకొక పూటయినా అంత తిన గలగతా వుండాం అడ్డంగా — జానెడో మూరడో గుడ్డపేలిక దొరకతా వుంది గాబట్టే మానాని కెరవకుండా తిరగతా వుండాం. కానీ తలదాసుకునేదానికే కాసింత సోట్లేదు. సెట్ల సేవలకింద విన్నోళ్లని బతకమంటారు మీరే సెప్పండి."

"అయితే నన్నిప్పుడేం చెయ్యమంటారు? నాకేవయినా ఎకరాలకొద్దీ పట్టాభూవు లుండాయనుకొంటున్నారా తలాకాస్త పంచ డానికి !"

ఆమె మాటల్లో అసహనం ఓరగంటి చూపుగా నా మీదికి పారింది.

నోట్లో నాలుక ఒక మూలకు నక్కింది."

ఆమెవైపు, ఆ గుంపు వైపు మార్చి మార్చి చూస్తూ బొచ్చుకుక్కకూడా గొప్పగా

# చెమటతో చెలగాటం

అరిచింది — అమ్మగారిని విసిగించకుండా వెళ్లండన్నట్లుగా.

ఆ గుంపు గుటకలు మ్రింగుతూ నిల బడింది.

'నోట్లో నాలుక' ధైర్యం చేసింది.

"సచ్చి మీ కడుపున పుట్టావమ్మా! మాకేవీ మిద్దెలొద్దు, మేళ్లొద్దు. తలా జానెడు గుడిసేసుకుంటే సాలు, కష్టమంటే తెలిసినోళ్లం మీ కష్టం పెట్టుకోవు లేమ్మా !"

విననట్లుగానే ఆమె ప్రతి మాటను చాలా జాగ్రత్తగా వినింది. ఆ కడపటి మాట చెవుల్లో పడినప్పుడు మాత్రం ముఖంలో కళలే మారినాయి. ఒక్కసారిగా దృష్టిని 'నోట్లో నాలుక' వైపు మరల్చింది.

"చూడయ్యా! కష్టమంటే మీకేకాదు తెలిసింది. నాక్కూడా తెలుసు నేనేవీ ఆకాశం నుండి అమాంతం ఊడి పడలేదు. మీ మాదిర నేనూ మామూలు మనిషినే!— నేను చెపుతున్నానుకదా? ఈనాటి నుండి మీ బాధలన్నీ నా బాధలనుకోండి మీరేం పెద్ద పెద్ద బంగళాలు కావాలంటున్నారా? లేదే!— గుడిసె వేసుకోవడానికి కాసంత జాగా. ఒక మనిష్షరింటో బాత్‌రూమంత జాగా ఆ మాత్రం సమకూర్చడం ప్రభుత్వం బాధ్యత. ఎట్లా యివ్వరో నేచూస్తాను లేదంటే మీ అందరి తరఫున నేను నిరాహారదీక్షచేస్తాను."

ఆ గుంపు ఆనందంతో ఉక్కిరిబిక్కిరై పోతూ ఉంది.

"రెక్కాడితేగాని డొక్కాడని బతుకులు మీవి. పనీపాట చెరుచుకోని అందరూయిట్లా వస్తే ఎట్లా! రావలసిన పనేలేదు. మీఅందరి తరపున యిదో యితనిని పంపండి చాలు. అదిగూడా అప్పుడప్పుడు జ్ఞాపకం చేయ డానికే!"

మాటల్ని మాత్రం అందర్నీ ఉద్దేశించి అంటున్నట్లున్నా— చూపులు మాత్రం నోట్లో నాలుకవైపు నిలిపింది.

'నోట్లో నాలుక' ఎగిరెగిరి పడింది.

"అంతేగదా మరి? అమ్మగారికిదొకిటే పనా? ఎన్ని పన్లు ఏంకతా?"—తగినట్లుగా తాళంవేస్తూ ఉంది— 'నోట్లో నాలుక.'

ఆమెలో లౌక్యం దర్జాగా లేచింది. నిటారుగా నిలబడి దిక్కులు కలయచూచింది. హుందాగా నాముందుకు నడిచింది "నువ్వా ఉన్నావ్? ఎందుకూ? చూచి నేర్చుకో!" అని మూతి మూతి పొడిచింది.

తట్టుకోలేక తల వంచుకొన్నాను

తావు దొరికినట్లు, ఆ తావులో తల కొక్క గుడిసె వేసుకొన్నట్లు, ఆ గుడిసెలో పిల్లాజెల్లాతో చల్లగా బతికినట్లు ఆ గుంపు సంబరపడిపోయింది. వంగివంగి నమస్కారాలు చేసింది.

ఆమె చిరునవ్వు నవ్వింది.

ఆ చిరునవ్వును తలకెత్తి ఆ గుంపు తరలిపోయింది.

ఆ గుంపు తరువాత మరికొంతమంది ఆ కొంతమంది తరువాత ఎవ్వరో ఒక్కరు ఆ ఒక్కరి తరువాత మరొకయిద్దరు ముగ్గురుగా వస్తూనే వున్నారు

వచ్చిన వాళ్ళందరు ఆమెకు నమస్కరిస్తూనే ఉన్నారు.

కొందరు నమస్కరిస్తే ఆమె తల వంకిస్తూ ఉంది

మరి కొందరికి కలుపలేక చేతులు కలుపుతూ ఉంది.

కొందరు కంట పడేసరికి లేచినట్లు లేచి మరలా అట్లానే సర్దుకొని కూర్చొంటూ ఉంది

మరి కొందరు వస్తే లేచి నిలబడి సాదరంగా ఆహ్వానిస్తూ ఉంది.

ఉదయాన ఆరేడు గంటల మధ్య నే నక్కడికి వెళ్ళినాను నేను వచ్చానని తెలిసి ఆమె వరండాలోనికి వచ్చింది. వచ్చి నన్ను చూస్తూ సోఫాలో కూర్చొనింది ఆమె సోఫాలో కూర్చొనిందని నేను ఆమెకు ఎదురుగా కూర్చున్నాను. అప్పుడు ఆరంభ మయింది ఈ కొలువు !

ఆమె ఆ సోఫాలో కొలువుదీరి అష్టావధానం చేసినట్లుగా, అటు వస్తున్నవాళ్లతో యిటు యింట్లో వాళ్లతో, మధ్య మధ్య ఫోనులో— సమస్యలు... సంప్రదింపులు... పరిష్కారాలు చేస్తూనే ఉంది.

నేను ఎదురుగా కూర్చునే ఉన్నాను.

ఆమె ఏ మాత్రం నన్ను గురించి పట్టించుకోవడమే లేదు. ఇంచుమించు నేనూ అంతే!— అయితే ఆమె కూర్చున్నతీరే నన్ను ఏడెనిమిదేళ్ళ వెనక్కులాక్కొనిపోయింది! అప్పుడు—

అప్పుడు కూడా ఒకరికెదురుగా ఒకరు

కూర్చునేవాళ్ళం. అయితే యిక్కడ కాదు. నా ఫ్యాక్టరీ ఆఫీసులో!—

అప్పుడు నాకొక చిన్న ఫ్యాక్టరీ ఉండేది. ఆ ఫ్యాక్టరీలో ఒక పలుగురైదుగురు పనిచేసే వాళ్ళు. రంచనుగా ఎనిమిది గంటలకే ఫ్యాక్టరీ తలుపులు తీసేవాడిని— పనివేళన పట్టింపుతో కాదు. ఆమె వచ్చి బయట నిలబడి చూస్తుందే! అని. తలుపులు తీయడమే తరువాయి మవ్వు ముందా? నేను ముందా? అన్నట్టుగా యిద్దరం ఆఫీసులో జొరబడే వాళ్ళం. అప్పటికి పనివాళ్ళు రాకుండా వుంటే ఆఫీసును శుభ్రంచేసే పని కూడా మాకే తగిలేది. ఒకరు చెత్త ఊడిస్తే యింకొకరు కుర్చీలు, టేబిలు శుభ్రం చేసేవాళ్ళం. ఆ తరువాత ఒకరికెదురుగా ఒకరు కూర్చునే వాళ్ళం!

అట్లా కూర్చుంటే—

ఎవరి కెదురుగా ఎవరు కూర్చున్నారు అన్న భావన ఉండేది కాదు.

ఎంతసేపు కూర్చున్నామో? తెలిసేది కాదు.

అసలు కాలం ఎట్లా గడిచిపోయేదో గుర్తుండేది లేదు.

ఇట్లా ఒక్క దినమా? రెండు దినాలా??

చూస్తూ చూస్తూ వుండగానే ఏడెనిమిది సంవత్సరాలు దొరలి పోయాయి. ఈ యేడెనిమిది సంవత్సరాల్లో—

సాయంకాలం ఆరు గంటలకు అర్ధగంట అటో యిటోగా ఫ్యాక్టరీ మూస్తే ఆమె లేచి వెళ్ళిపోయేది. ఆమె వెళ్ళిన గంట సేపటికి పది నిముషాలు అటో యిటోగా ఆమెను వెతుక్కుంటూ నేను వెళ్ళేవాడిని. అప్పటికే ఆమె నా కోసం ఎదురు చూస్తూ కూర్చుని ఉండేది. వరండాలో కాదు. వరండాలో అప్పుడు సోఫాకూడా లేదు. ఆ యింటి ప్రక్కన బీడు. ఆ బీడులో ఎవరో కట్టి వదలిన కడగాలుపై కూర్చుని ఉండేది. ఆ కడగాలుపై యిద్దరూ కూర్చునే వాళ్ళం. ఎదురెదురుగా కాదు— ప్రక్క ప్రక్కన!—

పరిసరాలతో పట్టింపు లేకుండా, పది మందీ ఆ దారిలో వస్తూ పోతూన్నారన్న స్పృహలేకుండా అర్ధరాత్రి వరకు కూర్చుని ఆలోచించేవాళ్ళం. చర్చించుకునేవాళ్ళం. ఆ కడగాల్లా బ్రతుకులు ఆగిపోకూడదని ఆశలు పెంచుకొనేవాళ్ళం!

ఆ రోజుల్లో బ్రతుకును గురించి ఎంత ఆందోళన? మరెంత ఆవేదన?

ఈ విధంగా కలిసి జీవించిన జీవితంలో ఆమె కూర్చున్న తీరు యింకా నాకు కన్నులకు కట్టినట్లు కన్పిస్తూనే ఉంది.

ఆమె ఆ రోజుల్లో కూర్చుండే వినయ విధేయతలు కొట్టొచ్చినట్లు కనుపించేవి.

ఆ మాట తీరులో మట్టూ మర్యాదలు ఉట్టిపడేవి.

ఆ కన్నుల్లో అమాయకత 'అయ్యో! పాపం!' అనిపించేది.

ఏ మగవాడైనా ఆఫీసులో అడుగు పెడితే ఆమె నిజంగా భారత స్త్రీ అనిపించేది.

ఆమేనా ఈమె?

ఆలోచిస్తున్నాను. ఆత్మీయతకు అవసరానికి ఉన్న వ్యత్యాసం అద్భుగుద్దినట్లుగుపిస్తుంటే— గమనిస్తున్నాను.

కనుపిస్తున్నా కనుపించనట్లు నటించడం ఆత్మవంచన. ఆత్మను వంచించుకోవలసిన అవసరం నాకు లేదు. అందుకే లేవడానికి ప్రయత్నిస్తున్నాను.

"ఇలా రారా బుజ్జీ!"— ఆప్యాయంగా పిలుస్తూ వుంది ఆమె.

ఆ పిలుపు చెవిని పడడంతో అటువైపు తిరిగి చూచినాను. అల్లంత దవ్వులో ఓ గండుపిల్లి. 'మ్యావ్! మ్యావ్!' అని అరుస్తూ ఉంది. ఆమె బ్రతిమాలుతున్నా అది రాకుండా మారాం చేస్తూనే ఉంది.

"నా బుజ్జిగదూ? నా బంగారుగాదూ? పిలుస్తుంటే రావాలి!"

ఆమె మందలింపును మిళితంచేసి మాటల్ని సాగదీస్తూ ఉంది.

"నిన్నెన్నుకొన్నవాళ్ళే నీకు భయపడుతున్నారు. నీవు వర్రెన్నుకొన్నావు. పెంచుకొంటున్నావు. మరి వేనెందుకుభయపడాలి?'— అన్నట్లుగా అది అడుగు అటూ యిటూ కదపకుండానిలబడి తీక్షణంగాచూస్తూ ఉంది.

"నీకెంత దిమాకే నా చిట్టితల్లీ!" అని అంటూ ఆమె పైకి లేచింది.

పైకి లేవబోతున్న నేను అట్లానే కుర్చీలో చతికిల పడినాను.


ఆమె లేచింది. రెండడుగులు ముందుకు వేసి ఆ పిల్లిని జవురుకొనింది. వచ్చి యధాస్థానంలో కూర్చుని పిల్లిని ఒడిలో కూర్చో బెట్టుకొనింది. అందల మెక్కినంత తృప్తిగా ఆ పిల్లి నన్ను గర్వంగా చూస్తూ ఉంది.

పిల్లికి జరిగిన మర్యాదల్ని కుక్క భరించలేకపోయింది.

అది— ఎవరో దానబ్బగంటుతిన్నట్లుగా 'కుయ్యో! కయ్యో!' అని అరుస్తూ ఉంది.

"ఒరే బాబూ! ఎవ్రరా లోపల?...టామీ అరుస్తూ ఉంది. ఏం కావాలో చూడు."

ఆమె ఆజ్ఞలు జారీ చేసింది. అయినా ఆ బొమ్మకుక్క తృప్తి పడలేదు. కొంపలు మునిగినట్లు అరుస్తూనే ఉంది.



"టామీ! ఊరుకో!- చెప్పాను కదా?... వస్తారూరుకో"'

ఆమె హెచ్చరిస్తూ ఉంది. ఆ కుక్క స్థాయి హెచ్చిస్తూ ఉంది.

కుక్క అరుస్తూంటే పిల్లికి హుషారెక్కి నట్లయింది. అది కూడా శక్తివంచన లేకుండా పోటీ పడుతూ ఉంది ఇద్దరు అభ్యర్థుల మధ్య ఎన్నికల ప్రచారం పోటీలాగా ఆరంపు కొనసాగుతూనే ఉంది.

ఆమె టీపాయ్‌మీద ఒక బిస్కట్‌ప్యాకెట్టు నందుకొనింది. విప్పి ఒక బిస్కెట్‌ను చేతికి తీసుకొనింది. అరుస్తున్న పిల్లిని ఊరడించ డానికి ప్రయత్నించింది. ఆ పిల్లి బిస్కెట్‌ను వాసన చూచినట్లు చూచి ఒక్క పెట్టు పెట్టింది ఎడమకాలితో!- బిస్కెట్ ముక్కలు ముక్కలై వరండా అంతా చెదరి పడింది.

చెల్లాచెదరైన బిస్కట్ వైపు చేదుగా చూస్తున్నాను. చూస్తూ ఆలోచిస్తున్నాను. పాపం! ఆ దరిద్రపు గుంపుకేం తెలుసు?- తమ బిడ్డలు కనీసం చూడ మోచని బిస్కెట్లు కలవారి యిండ్లల్లో పిల్లులకు కూడా రుచించవని!- ఆ మాత్రం బిస్కెట్టును వాళ్ళ పిల్లల చేతుల్లో పెట్టి వుంటే—ఆకాశంలో చందమామను అరచేతిలో పెట్టేవంతగా ఆనంద పడేవాళ్ళేమో?

ఆ యింట్లో పనిపిల్ల ఎప్పుడు గమనిం చిందోయేమో? వరండాలో చెదరి పడిన బిస్కెట్టు ముక్కల్ని అతి జాగ్రత్తగా ఊడ్చి చేటకెత్తుతూ ఉంది.

ముక్కలయిన నా గుండెనే చేటకెత్తు తున్నట్లనిపించింది.

ఆమె పిల్లిని సముదాయిస్తూ ఉంది.

అయిదునిముషాలకు ముందు ఆమె జారీ చేసిన ఆజ్ఞ అప్పుడు పాటింపబడుతూ ఉంది. ఓ కుర్రవాడు 'టామీ'కి పాలు త్రాగించ డానికి యత్నిస్తున్నాడు. అది ఒక రాగాన చెప్పిన మాట వినడంలేదు. ఎడమచేత్తో మూతిమీద పడుతున్న వెంట్రుకల్ని వెనక్కు తోసుకుంటూ, కుడిచేత్తో ఆ కుక్క బొచ్చు నిమురుతూ, పాలు త్రాగమని బుజ్జగిస్తు న్నాడు. అది కన్నెత్తి పాలున్న పళ్లెం వైపు చూడకుండా- ముంగాళ్లెత్తి ఆ కుర్రవాడి ఎదమీద గీకుతూ ఉంది.

"నా బుజ్జివి కదూ ? ... నా చిట్టివి కదూ ? ... పాలు తాగమ్మా !" అని ఆ



కుర్రవాడు కుక్క మూతిలో మూతిపెట్టి బ్రతిమాలుతున్నాడు. అతడట్లా వంగి వుంటే అతని మెడలో బంగారు గొలుసు మిల మిల మెరుస్తూ వ్రేలాడుతూ ఉంది. ఆ కుక్క పాలు తాగడం మరచి ఆ గొలుసుతో ఆడుకొంటూ ఉంది. దానికేం తెలుసు ? — ఈ దేశంలో ఆ మాత్రం పాలు దొరకక ఎంతోమంది పసిపిల్లలు ప్రాణాలు పోగొట్టు కుంటున్నారని !.

"అమ్మా ! అంత అన్నం బెట్టండి తల్లీ !"

"పొద్దు కన్నుల్లో పెట్టుకొనొచ్చినావు గదే పోరీ !"

పిల్లిని నిమురుతూ ఆమె మాటల్ని విసిరింది.

> **సరిహద్దులు**
>
> నా దేశానికి
> మూడువైపులా కన్నీళ్లు— !
> ఒక వైపు
> గడ్డ కట్టిన ఆనంద బాష్పాలతో
> దేశ ఔన్నత్యాన్ని చాటే
> ఎత్తైన పర్వతాలు.
>
> - 'ఉషస్విని'

"మొన్నట్నుండి పస్తు బడి సస్తుండాదమ్మా !"

"ఒళ్లు దాచుకొనిట్లా వీధుల మింద పడితే ఏఁవవుతుందే ? దుక్కలాగుండావ్ ? ...నీకేం చేటుగాలదా ? వచ్చి యింట్లో పనిచెయ్. తిండి పెడ్తాం !"

ప్రయత్నించి దృష్టిని వీధివైపు త్రిప్పినాను.

ఓ పది పన్నెండేండ్ల పాప. మునక్కాడలా సన్నగా వుంది. చేతిలో మట్టి మూకుడు ఖాళీగా వుంది. ఒంటి మింద చియ్య లేక పోయినా వస్తున్న వయస్సును దాచిపెట్టు కోవడానికి ఆ అమ్మాయి సూదీ దారానికి చాలా పని కల్పించినట్లుంది. ప్రాణం కన్నుల్లోనే వుంది.

"మా యమ్మకు జరదమ్మా ! వారం దినాల్నుండి వదలకుండా కాస్తా వుంది. తాతాగుంటకట్టమింద గుడిసిలో మూసిన కన్నట్లా తెరవకుండా పడుండాది. నేనే పెద్దదాన్ని. నా కన్నా సిన్నోళ్లు ముగ్గు రుండారు !"

"ముగ్గురేనా ? యింకా ఒక ముగ్గుర్ని కనమని చెప్పరాదూ నీ యమ్మకు. దేశంలో జనాభా తగ్గిపోతావుండాదని తల్లడిల్లి పోతుండారే !"

"అమ్మకు వొళ్ళు బాగుంటే నాకీ గతి పట్టేది కాదమ్మా ! ... కూలీనాలీ చేసి మా కంత గెంజి పోసేది. నే నెప్పుడూ యిట్లా అడుక్కోవడానికి రాలేదమ్మా ! సూస్తే మారాజుల్లా వుండారు. సెయ్యెత్తి దణ్ణం పెడతాను. అంతన్నం పెట్టించడమ్మా !"

"పొద్దు పుట్టి పుట్టక ముందే వండి వార్చి మీ కోసం ఎదురు చూస్తున్నాం. ఉండమ్మా పెట్టమంటాను." పిల్లికి ముద్దు పెడుతూ ముద్దుగా పలికిందామె !

"ముగ్గురు కసుగంతులు. మూన్నాళ్ళ యిందమ్మా మెతుకు మొకంచూసి."

"ఏయ్ ! వాగుడుకాయా ! నీ క్కాదూ చెప్పేది. పోపో !"

"సచ్చి మీ కడుపున పుట్తానమ్మా !"

"ఎందుకూ? యిద్దోయిట్లా అడక్కచ్చి సాకమనా ?"

చివుక్కుమనింది మనస్సు. గుండె గూటిలో బదుక్కున్న నిగ్రహానికి రెక్క లొచ్చినాయి. అది చెప్పకుండా చెందకుండా ఎగిరిపోయింది.

"అంత పెట్టి పంపరాదూ !"

చొరవచేసుకొన్నాను.

"ఓయబ్బో ! దయారసం మహాగా కారిపోతూందే ! అంతగా వుంటే వెంట పెట్టుకొని వెళ్ళి అంత గాకబోతే 'యింత' పెట్టి పంపండి. ఎవరు వద్దన్నారు ?"

ఆ 'యింత'కు చేతులతో రూపాన్నిస్తూ కులికిందామె.

కలుక్కు మనింది మనస్సు !

మారు మాట్లాడకుండా పైకి లేచినాను.

"రేయ్ ! డ్రైవర్ ! ఎంత చెప్పినా విన్నంటూ ఉంది. ఒక ముంతుడు నీళ్లు దెచ్చి దాని మొగాన కొట్రా !"

వరండా దాటి వంచిన తల ఎత్తకుండా నడుస్తున్న నాకు ఆ మాట చెవుల్లో పడేసరికి మరింత వాలిపోయింది తల !

## చెమటతో చెలగాటం

ఆ యింటియింటు నుండి కదల్నేక కదిలిన దీనాకృతి నన్ను వీడలా వెన్నాడుతూనే ఉంది.

నేను ముందుకే నడుస్తున్నాను. నా మనస్సు మళ్లీ నాలుగె దేండ్ల వెనక్కు వెళ్లింది.

ఆ రోజుల్లో ఒకానొకరోజు—

అలవాటుప్రకారం ఉదయం ఏనిమిది గంటలకే ఫ్యాక్టరీ తలుపు తీసినాను. నాతో పోటీపడినట్లుగా లోపల జొరబడడానికి ఆమె అక్కడలేదు. అదే ఆలోచిస్తూ ఆఫీసులో అడుగు పెట్టినాను. అట్లానే కాసేపు నిలబడినాను. అంతలో పనివాళ్ళు వచ్చినారు. ఆఫీసు శుభ్రపరచినారు. వాళ్ల వాళ్ల పనులు వాళ్లు చేసుకొంటున్నారు అంతవరకు ఆమె రాని కారణాన్ని ఊహిస్తూ నేను కుర్చీలో కూలబడినాను. ఆ కొద్దిపాటి ఆలస్యాన్ని భరించలేని తల వాలిపోయింది !

ఆ విధంగా ఎంతోసేపు గడవలేదు.

మెడ నొప్పి పుట్టినట్లనిపించి తల పైకెత్తినాను.

ఎదురుగా ఆమె ! ఎప్పుడు వచ్చిందో వచ్చింది. మాటా మంతీ లేకుండా నిలబడింది. ఆమె వాలకం అవగాహన కాలేదు నవ్వుతూ నవ్విస్తూ సెలయేరులా తుళ్లుతూ తూలుతూ ఎదుటపడే మనిషి— మౌనంగా నిలబడింది కన్నీళ్లనుప్రయత్నించి ఆపుకొంటున్నట్టుంది.

"ఎందుకట్లున్నావ్ ? యేంజరిగిందని?" ఆతురతగా అడిగినాను.

పరామర్శకు, ఆత్మీయతకు అవినాభావ సంబంధ మున్నట్లుంది.

ఆమె దుఃఖం కట్టలు తెంచుకొనింది.

"ఎందుకట్లా ఏడుస్తున్నారు ? అసలేం జరిగిందో చెప్పండి ?"

"నే నెందుకు బతకాలండీ ? ఎప్పుడో పోయిన పుణ్యాత్ముడు నన్ను కూడా తీసుకొని పొయ్యుంటే యే బాధా వుండేదిగాదు. కన్న బిడ్డల కింత తిండి పెట్టలేనిదాన్ని..."

"ఆఁ !"

"నిన్నటి నుండి పిల్లలు పస్తు !"

ఆ మాటలు చెవిని పడడంతో కడుపులో చెయ్యిబెట్టి దేవినట్లయింది.

"మరి నిన్ననే ఎందుకు చెప్పలేదు ?"

ఆమె వంచిన తల ఎత్తలేదు. పెదవి కదపలేదు. కన్నీటి బొట్లు మాత్రం ముత్యాల్లా నేల రాలుతున్నాయి. ఏంచేయాలో తోచకుండా ఆలోచనలో పడినాను. అసలు ఆలోచనలో పడవలసిన అవసరంలేదు. ఆమె అవసరాన్ని ఆదొకోగలిగిన శక్తి అప్పట్లో నాకుంది. అయితే నా యింటిది ఖజానా తత్త్వం !

ప్రతిరోజా సాయంకాలానికి వందో రెండు వందలో చేతికి వస్తాయి. ఆ డబ్బు యిల్లు చేరిందంటే ఖజానాలో కట్టినట్లే ! ఖజానాలో కట్టడం సులభం తీయాలంటేనే తొంభైతొమ్మిది నిబంధనలు. అందుకే ఆలోచిస్తున్నాను. అట్లా ఆలోచిస్తూ వుండగానే తపాలా బంట్రోతు వచ్చినాడు. ఉత్తరాలతో కలిపి ఒక రిజిష్టర్డ్ ఉత్తరాన్ని యిచ్చినాడు. విప్పి చూస్తే చెక్కు ! నాలుగు

### రూపాలు

కానుకు
రూపాలు రెండు
బొమ్మ
బొరుసు !
అదిచ్చే
వ్యత్యాసాలు
కూడా రెండే
ఉన్నోళ్లు
లేనోళ్లు ! !

— అమ్జద్

వందలకు చెక్కు ! — ఎదురు చూస్తున్న క్షణంలో ఎదురు చూడని డబ్బు చేతి కందింది. ఆ ఆనందమే వేరు !

ఉరుకులు పరుగులు మీద బ్యాంకుకు వెళ్లినాను. వెళ్లినంత త్వరగా తిరిగివచ్చినాను. ఆమె చేతిలో అందులో సగం డబ్బు పెట్టినాను ఆమె పల పలా కన్నీళ్లు కార్చింది అవి కన్నీళ్లు కావు...

ఆ రోజు...ఆ సమయంలో నిజంగా నా గుండెకు రెక్కలు వచ్చినాయి.

ఈ రోజు ఆ రెక్కలే తెగి ముక్కలు ముక్కలైనాయి.

నేను నోరు కదపకుండా లేచివచ్చివుంటే —ఈ ఆలోచనలకంత ఆస్కారమే ఉండేది కాదు. నడమంతరపు సిరి లక్షణాలే యివి అని సరిపెట్టుకొని వుండవచ్చు. కానీ — 'మూన్నాళ్లయింది మెతుకు కొరికి !' అని అంగలారుస్తున్న అభాగ్యురాలి తరపున వకాల్తా పుచ్చుకొనింది నేను. అంత పెట్టమని అడిగింది నేను. ఆమె సమాధానం చెప్పింది కూడా నాకే ! మహా గొప్పగా చెప్పింది.

అదే తీరులో —

ఆ రోజు 'బిడ్డలు పస్తు' అని అన్నపుడు —"నీ బిడ్డలకేం ? దుక్కల్లాగా వుండారే ? ఏందుకు పస్తుండాలి ? ఫ్యాక్టరీలో పని చెయ్యమనరాదా ?" అని నేను చెప్పలేక పోయాను. అది నా బలహీనత. అందుకే బాధలు పడుతున్నాను

ఆమె అనగలుగుతూ ఉంది.

కాబట్టే బాగుపడింది.

"అదీ ఒక బాగేనంటావా ?" — మనసు ఎదురు తిరిగింది.

"వాళ్లకేం తక్కువయిందని ?"

"మానవత ఒక్కటే"

"ఎట్లా ఈమాట అనగలుగుతున్నావ్ ?"

"వాళ్లు పరులచెమటతో బతుకుతున్నారు కాబట్టి !"

"పరుల చెమటతోనా?"

"లేకుంటే—వాళ్లు చెమట తీసి సంపాదిస్తున్నారా ?"

"ఇది ఈర్ష్యతో అంటున్న మాట. వాళ్ల అదృష్టం జరుగుతూ వుంది.

"జరిపించుకొంటున్నారు"

"ఎంతకాలం ?"

"చెమట ఎదురు తిరగనంతకాలం !"

"పరుల చెమటతో చెలగాటం నిప్పుతో చెలగాటం. ఎప్పుడో ఒకప్పుడు ఎదురు తిరిగి దహిస్తుంది"

"నిర్వీర్యమైపోతున్న ఈ జాతికి ఎదురు తిరిగే శక్తి వుందంటావా ?"

"వెనక్కు తిరిగిచూడు. చరిత్ర నడుసు చెబుతుంది"

వెనక్కుతిరిగి చూచినాను.

చరిత్ర నన్ను ముందుకు చూడమనింది.

కనుచూపు మేరలోనే—

పిల్లలు తింటున్న బిస్కట్లు పిల్లలు తింటున్నారు.

కుక్కలు తాగుతున్న పాలు ఏందరో పసిపాపల ప్రాణాల్ని రక్షిస్తున్నాయి.

కారణభూతమైన శ్రమశక్తికి చేయెత్తి నమస్కరించినాను !